This Question Paper contains 4 Printed Pages.

**22T(A)**

# SOCIAL STUDIES, Paper-II

*(Telugu version)*

**Parts A and B**

**Time : $2\frac{1}{2}$ Hours]** **[Maximum Marks : 50**

**సూచనలు :**

1. ***Part-A*** ప్రశ్నలకు సమాధానములు ప్రత్యేక జవాబు పత్రములో వ్రాయవలెను.
2. ***Part-B*** లోని ప్రశ్నలకు సమాధానములు ఆ ప్రశ్న పత్రంలోనే వ్రాయవలెను మరియు దానిని ***Part-A*** జవాబు పత్రానికి జత చేయవలెను.
3. ***Part-A*** లోని ప్రపంచ మ్యాప్‌ను జవాబు పత్రమునకు జత చేయవలయును.

## Part-A

***Time : 2 Hours*** ***Marks : 35***

### SECTION - I

*5×2=10*

**సూచనలు :** 1. ప్రతి గ్రూపు నుండి **రెండింటికి** తక్కువ లేకుండా ఏవైనా **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు **రెండు** మార్కులు.

### GROUP - A

**1.** చైనాలో జరిగిన 'మే 4 ఉద్యమం' గూర్చి రాయండి.


**2.** క్రింది విషయాన్ని చదివి, అర్థం చేసుకొని ప్రశ్నకు సమాధానం రాయండి.

ఐక్యరాజ్యసమితి శాశ్వత శాంతి, మానవ అభివృద్ధి అన్న రెండు ఉద్దేశాలతో ఏర్పడింది. అదే సమయంలో అది దేశాల స్వయంప్రతిపత్తిని గుర్తించి ప్రపంచశాంతికి ముప్పు లేదా తీవ్ర మానవహక్కుల ఉల్లంఘన వంటి సందర్భాల్లో తప్పించి దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోనని మాట ఇచ్చింది.

**ప్రశ్న :** ఐక్యరాజ్యసమితి ఉద్దేశాలపై వ్యాఖ్యానించండి.

**3.** అమెరికా పౌరహక్కుల ఉద్యమానికి గల కారణాలేమిటి?

**4.** ప్రక్క పటాన్ని పరిశీలించి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




**ప్రశ్నలు :**

(A) భారతదేశ ఈశాన్య సరిహద్దు దేశాలు రెండింటిని పేర్కొనండి.

(B) భారతదేశంతో సముద్రతీర సరిహద్దు గల దేశాలు రెండింటిని పేర్కొనండి.

## GROUP - B

**5.** 42వ రాజ్యాంగ సవరణ ఉద్దేశాలు ఏమిటి?

**6.** ప్రస్తుత ప్రభుత్వాలు ప్రారంభించిన ప్రజా సంక్షేమ పథకాల గురించి వ్రాయుము.

**7.** సమాచార హక్కు చట్టం గూర్చి సంక్షిప్తంగా రాయండి.

**8.** ఈ క్రింది సమాచారాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1980లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చింది. వెంటనే తొమ్మిది రాష్ట్రాలలోని కాంగ్రెసేతర, జనతా ప్రభుత్వాలను రద్దుచేసి జనతా పార్టీ రీతిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించింది. తమిళనాడు, పశ్చిమ బెంగాలల్‌లలో మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ విజయం సాధించింది.

**ప్రశ్నలు :** (A) 1980కు ముందు ఏ పార్టీ అధికారంలో ఉంది?

(B) ఏ రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓడిపోయింది?

## SECTION - II

*4×1=4*


**సూచనలు :** 1. క్రింది ఆరు ప్రశ్నలలో ఏవేని **నాలుగు** ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు **ఒక** మార్కు.

**9.** హిందూ మహాసభ, ఆర్ఎస్ఎస్‌లు ఏ మార్పు తీసుకురావాలని ఆశించాయి?

**10.** క్రింద ఇవ్వబడిన బార్ గ్రాఫ్‌ను పరిశీలిస్తే, ఏ సంవత్సరాల మధ్య ఆయుధ పోటీ పెరిగినట్లు తెలుస్తుంది?

**గ్రాఫ్ : ఆయుధ పోటీ**




*1880-1914* మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా–హంగెరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు

**11.** NATO ను విస్తరించండి.

**12.** ప్రచ్ఛన్న యుద్ధం అనగా ఏమిటి?

**13.** రాజ్యాంగంలో కల్పించిన సామాజిక మార్పునకు దోహదం చేసే అంశాలు ఏవి?

**14.** ప్రాంతీయ రాజకీయ పార్టీలకు రెండు ఉదాహరణలీయండి.

## SECTION - III

*4×4=16*

**సూచనలు :** 1. ప్రతి విభాగం నుండి రెండేసి ప్రశ్నలకు తగ్గకుండా **నాలుగు** ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు **నాలుగు** మార్కులు.

### GROUP - A

**15.** వర్సయిల్స్ ఒప్పందంలోని నిబంధనలు ఏవి? రెండవ ప్రపంచ యుద్ధానికి వర్సయిల్స్ ఒప్పందం ఎంతవరకు కారణమయినదో వివరించండి.

**16.** 'నేడు ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలలో ముఖ్యమైనది పర్యావరణ కాలుష్యం.' నైజీరియాలోని నైజర్ డెల్టాను ఉదాహరణగా తీసుకొని, పర్యావరణ కాలుష్యానికి కారణాలు నాల్గింటిని మరియు కాలుష్య ఫలితాలు నాల్గింటిని పేర్కొనండి.

**17.** 1967 ఎన్నికల తరువాత రాజకీయ వ్యవస్థలో వచ్చిన ముఖ్యమైన మార్పులు ఏవి?


**18.** భారతదేశ విభజనకు దారి తీసిన వివిధ కారణాల జాబితాను తయారు చేయండి.

### GROUP - B

**19.** సామాజిక ఉద్యమాల మౌలిక అంశాల విశిష్టతను ప్రశంసిస్తూ ఒక వ్యాసం రాయండి.

**20.** భారత సమాఖ్య వ్యవస్థ లక్షణాలు వివరించండి.

**21.** క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి దిగువన యివ్వబడిన ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.




గ్రాఫ్ : అమెరికా, రష్యాల వద్ద అణ్వాయుధ నిల్వలు

**ప్రశ్నలు :** (*i*) 1955-1975 మధ్య కాలంలో ఏ దేశం ఎక్కువ ఆయుధ నిల్వలు కలిగి ఉంది?

(*ii*) 1965లో అమెరికా కలిగి ఉన్న అణ్వాయుధాల సంఖ్య ఎంత?

(*iii*) రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ దేశాలు రెండు శిబిరాలుగా విడిపోవడానికి దారితీసిన పరిస్థితులేమిటి?

(*iv*) 1990 తరువాత దేశాల అణ్వాయుధ నిల్వలు తగ్గిపోవటానికి గల కారణమేమిటి?

**22.** మైరా పైబీ ఉద్యమం గూర్చి వివరించండి.

## SECTION - IV

*5×1=5*

**సూచన :** మీకివ్వబడిన **ప్రపంచ** పటంలో ఏదేని గ్రూపు నుండి **5** దేశాలు/ప్రాంతాలను గుర్తించండి.

**23. GROUP - A**

1. టర్కీ
2. ఫ్రాన్స్
3. అమెరికా సంయుక్త రాష్ట్రములు
4. బంగ్లాదేశ్
5. మధ్యధరా సముద్రం

**లేదా (OR)**

**GROUP - B**

1. రష్యా
2. ఆస్ట్రియా
3. నేపాల్
4. మాస్కో
5. మెక్సికో

This Question Paper contains 6 Printed Pages.

**22T(B)**

# SOCIAL STUDIES, Paper-II

*(Telugu version)*

**Parts A and B**

**Time : $2\frac{1}{2}$ Hours]** **[Maximum Marks : 50**

**గమనిక :** ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములను ఎదురుగా గల ఖాళీలలో వ్రాసి **Part-B** ప్రశ్నపత్రాన్ని **Part-A** జవాబు పత్రానికి జత చేయుము.

## Part-B

***Time : 30 minutes*** ***Marks : 15***

సూచనలు : *1.* **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

*2.* ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు.

*3.* **1** నుండి **20** వరకు ఇవ్వబడిన బహుళైచ్ఛిక ప్రశ్నలకు (A, B, C, D) సమాధానములు ఇవ్వబడినవి. సరియైన సమాధానమును బ్రాకెట్లలో వ్రాయుము.

*4.* జవాబులను దిద్దిన, కొట్టివేసి తిరిగి వ్రాసిన మార్కులు ఇవ్వబడవు.

**I.** ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించు అక్షరమును (A, B, C, D) బ్రాకెట్లలో పెద్ద అక్షరములో (Capital Letter) వ్రాయండి. *20×½=10*

**1.** సామ్యవాద ప్రభుత్వంలో ఏ సూత్రాన్ని నీవు ప్రశంసిస్తావు? [ ]

(A) మతరాజ్యం

(B) రాజు నియంత

(C) సమానత్వం

(D) పెట్టుబడిదారీ విధానం

**2.** యుద్ధ వినాశనానికి గురయిన దేశాలు తమ ఆర్థికస్థితిని పునఃనిర్మించుకుంటున్న క్రమంలో ప్రపంచం చూసిన కొత్త ప్రక్రియలలో గుర్తించదగినది. [ ]

(A) సామ్రాజ్యవాదం

(B) నియంతృత్వం

(C) ఐక్యరాజ్యసమితి స్థాపన

(D) వలస పాలన

3. క్రింది వాక్యములలో తప్పుగా పేర్కొనబడినది. [

(A) 1956లో రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టాన్ని (SRC) పార్లమెంట్ ఆమోదించింది.

(B) SRC లో B.R. అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ మరియు వల్లభాయ్ పటేల్ సభ్యులుగా ఉన్నారు.

(C) భాషా ప్రయుక్త రాష్ట్రాలు భారతదేశాన్ని బలహీనపరచలేదు.

(D) SRC నివేదిక ఆధారంగా తొలుత 14 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలు ఏర్పడ్డాయి.

4. దేశ ఐక్యత, సమగ్రతలనే ప్రశ్నార్థకంగా మార్చివేసే పరిస్థితులు .......... [

(A) రాజకీయ ఉద్దేశాలకు మతాన్ని వాడుకోవటం

(B) ప్రభుత్వ పక్షపాత ధోరణి

(C) ప్రజా ఉద్యమాలు

(D) పైవన్నీ

5. సన్ యెట్–సెన్ వ్యక్తిత్వంలోని అభినందించదగిన అంశం [

(A) ప్రజాస్వామ్య భావనలతో ప్రభావితమయ్యాడు

(B) చైనా భవిష్యత్తు పట్ల ఆలోచన

(C) చైనా సమస్యలపై కార్యాచరణ పథకం తయారీ

(D) పైవన్నీ

★ కిందనీయబడిన పటాన్ని పరిశీలించి 6 మరియు 7 ప్రశ్నలకు సమాధానములు కనుగొనండి.


1. నర్మదా బచావో ఆందోళన్

2. సైలెంట్ వ్యాలీ ఉద్యమం

3. సారా వ్యతిరేక ఉద్యమం

4. మైరా పైబీ ఉద్యమం

5. చిప్కో ఉద్యమం




6. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఉద్యమం .......... [

(A) సైలెంట్ వ్యాలీ ఉద్యమం

(B) చిప్కో ఉద్యమం

(C) సారా వ్యతిరేక ఉద్యమం

(D) నర్మదా బచావో ఆందోళన్

**7.** చిప్కో ఉద్యమం జరిగిన రాష్ట్రం .......... [ ]

(A) మహారాష్ట్ర (B) మణిపూర్

(C) కేరళ (D) హిమాచల్ ప్రదేశ్

**8.** మైరా పైబీ ఉద్యమంలో వీరి పాత్ర ప్రశంసనీయమైనది. [ ]

(A) సైనికులు (B) ఉద్యోగులు

(C) విద్యార్థులు (D) మహిళలు

**9.** ప్రపంచ శాంతిని నెలకొల్పుటకు స్థాపించబడి కొనసాగుతున్న సంస్థ .......... [ ]

(A) నాటో (B) నానాజాతి సమితి

(C) ఐక్యరాజ్యసమితి (D) అంతర్జాతీయ కార్మిక సంస్థ

**10.** ప్రపంచ జనాభా విషయంలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో ఉన్న దేశాలు వరుసగా .......... [ ]

(A) ఇండియా, చైనా (B) చైనా, ఇండియా

(C) చైనా, రష్యా (D) ఇండియా, రష్యా

**11.** ప్రజాస్వామ్య స్థాపనలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దేశం .......... [ ]

(A) వియత్నాం (B) అమెరికా

(C) నైజీరియా (D) చైనా

**12.** ప్రస్తుతం భారతదేశంలో లేని పార్టీ .......... [ ]

(A) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐ)

(B) భారతీయ జనతా పార్టీ

(C) కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా

(D) ముస్లిం లీగ్

**13.** ఐక్యరాజ్యసమితిలోని ప్రస్తుత సభ్యదేశాల సంఖ్య .......... [ ]

(A) 173 (B) 183

(C) 193 (D) 163

**14.** క్రిందనీయబడిన ప్రకటనలలో సరియైనవాటిని కనుగొనండి. [ ]

1. మొదటి సార్వత్రిక ఎన్నికలు 1952లో జరిగాయి.
2. 16వ సార్వత్రిక ఎన్నికలు 2014లో జరిగాయి.
3. మొదటి సార్వత్రిక ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించింది.
4. 16వ సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించింది.

(A) 1, 3 మరియు 4 (B) 2, 3 మరియు 4

(C) 1, 4 మరియు 2 (D) 1, 2, 3 మరియు 4

**15.** ఇరోం షర్మిళ ఏ చట్టాన్ని రద్దు చేయాలని గత 10 సంవత్సరాల కంటే ఎక్కువ కాలంగా నిరాహారదీక్ష చేస్తుంది? [ ]

(A) ఫెమా చట్టం (FEMA Act)

(B) సివిల్ సర్వెంట్ల ప్రత్యేక అధికారాల చట్టం

(C) ఆర్టికల్ - 370

(D) సాయుధ దళాల ప్రత్యేకాధికారాల చట్టం

**16.** ప్రతి జవాబుకు మార్కులు సరిగా వేశారో లేదో చూసుకునే వీలు కల్పిస్తూ జవాబు పత్రం పొందే హక్కును విద్యార్థులకు కల్పించే చట్టం .......... [ ]

(A) సమాచార హక్కు చట్టం (B) బాలల హక్కుల చట్టం

(C) స్టాంప్స్ & రిజిస్ట్రేషన్స్ చట్టం (D) న్యాయసేవల చట్టం

**17.** J.M. కీన్స్ గొప్ప .......... [ ]

(A) శాస్త్రవేత్త (B) రాజకీయవేత్త

(C) ఆర్థికవేత్త (D) పర్యావరణవాది

18. ఇండో–చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ ఈ దేశానికి చెందినది. [ ]

(A) ఇండియా (B) నైజీరియా
(C) చైనా (D) వియత్నాం

19. త్రైపాక్షిక కూటమిలో లేని దేశం .......... [ ]

(A) జర్మనీ (B) ఫ్రాన్స్
(C) ఆస్ట్రియా (D) ఇటలీ

20. న్యాయసేవా పీఠాలు వీరి గురించి ఏర్పాటు చేశారు. [ ]

(A) సైనికులు (B) ప్రభుత్వ ఉద్యోగులు
(C) బలహీన, పేదవర్గాలు (D) ధనికులు

**II. క్రింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.** $5 \times 1/2 = 2\frac{1}{2}$

21. 'ఆధునిక చైనా నిర్మాత' గా .......................................... ను పరిగణిస్తారు.

22. ముసాయిదా రాజ్యాంగంలో ................................ అధికరణాలు ఉన్నాయి.

23. 1978లో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కౌలుదార్ల నమోదు, హక్కుల రక్షణకు చేపట్టిన కార్యక్రమం ..........................................................................

24. స్వాతంత్ర భారతదేశ ప్రథమ ప్రధాని ..................................................

25. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ప్రభుత్వ శాఖలో అమలుచేయు అధికారి ..........................................................................

**III. ఈ క్రింది వాటిని సరియైన సమాధానాలతో జతపరచుము. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.** *5×½=2½*

| *GROUP-A* | | *GROUP-B* |
|---|---|---|
| **26.** రష్యా విప్లవము | [ ] | (A) 1956 |
| **27.** క్విట్-ఇండియా ఉద్యమం | [ ] | (B) 1971 |
| **28.** పంచశీల ఒప్పందం | [ ] | (C) 1981 |
| **29.** రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టం | [ ] | (D) 1942 |
| **30.** గ్రీన్‌పీస్ ఉద్యమం | [ ] | (E) 1952 |
| | | (F) 1917 |
| | | (G) 1964 |
| | | (H) 1954 |